# న్యాయవాదుల సంక్షేమమే నా లక్ష్యం

■ న్యాయవాదుల సంఘం అధ్యక్షులు పిట్టల మనోహర్



**కరపత్రం ప్రతినిధి వేములవాడ**
న్యాయవాదుల సమస్యలను పరిష్కరించడం, వారి సంక్షేమం కోసం కృషి చేయడం నా ప్రధాన ధ్యేయమని వేములవాడ న్యాయవాదుల సంఘం నూతన అధ్యక్షులు పిట్టల మనోహర్ తెలిపారు. బుధవారం బార్ హాల్లో నిర్వహించిన కార్యక్రమంలో నూతనంగా ఎన్నికైన కమిటీకి ఎన్నికల అధికారి తిరుమల్ గౌడ్ ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం పిట్టల మనోహర్ అధ్యక్ష బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, న్యాయవాదుల హక్కుల పరిరక్షణతో పాటు వృత్తి సంబంధిత ఇబ్బందులను పరిష్కరించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటామని చెప్పారు. కోర్టు వసతుల అభివృద్ధి, యువ న్యాయవాదులకు ప్రోత్సాహం, సంక్షేమ పథకాల అమలు వంటి అంశాలకు ప్రాధాన్యత ఇస్తామని పేర్కొన్నారు. అన్ని వర్గాల న్యాయవాదులను కలుపుకొని సంఘ అభివృద్ధికి కృషి చేస్తానని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదుల సంఘం ఉపాధ్యక్షులు గొంటి శంకర్, ప్రధాన కార్యదర్శి పుప్పాల బాను కృష్ణ, జాయింట్ సెక్రటరీ కనికరపు శ్రీనివాస్, లైబ్రరీ సెక్రటరీ మొగిలి సుజాత, క్రీడలు–సాంస్కృతిక కార్యదర్శి వంగల కర్ణ, కోశాధికారి జెట్టి శేఖర్, మహిళా ప్రతినిధి తమిరి అన్నపూర్ణ, సీనియర్ ఈసీ సభ్యులు నామాల రాజశేఖర్ రెడ్డి, వేముల సుధాకర్ రెడ్డి, మారు ముఖం అనిల్ కుమార్, జూనియర్ ఈసీ సభ్యులు ఉల్లెందుల అనిల్, ఒద్యారపు వేణు కుమార్, వడ్లకొండ శ్రీకాంత్, బూర సరితతో పాటు సీనియర్, జూనియర్ మహిళా న్యాయవాదులు పాల్గొన్నారు.

# ఆర్జీ వన్ ఏరియా వార్షిక లక్ష్యంలో 82 శాతం ఉత్పత్తి

– అర్జీ వన్ జీఎం లలిత్ కుమార్



**కరపత్రం ప్రతినిధి గోదావరిఖని ఏప్రిల్ 01:**
ఆర్జీ వన్ ఏరియా వార్షిక లక్ష్యంలో 82 శాతం ఉత్పత్తిని సాధించినట్లు అర్జీ వన్ జీఎం లలిత్ కుమార్ తెలిపారు. ఆర్జీ వన్ జీఎం కార్యాలయంలోని సమావేశ హాల్లో బుదవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో అర్జీ వన్ ఏరియా మార్చి మాసంలో సాధించిన ఉత్పత్తి తోపాటు, 2025 – 26 వార్షిక లక్ష్యంలో సాధించిన ఉత్పత్తి వివరాలను వెల్లడించారు. అర్జీ వన్ ఏరియాలో మార్చి మాసంలో 4,09,100 టన్నుల ఉత్పత్తి లక్ష్యానికి గాను 2,61,223 టన్నుల ఉత్పత్తితో 64 శాతం, వార్షిక లక్ష్యంలో 44,90 వేల టన్నులకు గాను 36,63,986 టన్నుల ఉత్పత్తిని సాధించింది. కాగా సింగరేణి వ్యాప్తంగా 81 శాతం ఉత్పత్తిని సాధించి, వార్షిక లక్ష్యాన్ని సాధించలేక పోయింది. ఈసారి కొన్ని పరిస్థితుల కారణంగా అనుకున్న లక్ష్యాన్ని సాధించలేక పోయాయని జిఎం వెల్లడించారు. బొగ్గు డిస్పాచ్ విషయంలో మాత్రం రికార్డ్ స్థాయిలో ఉండడం గమనార్హం. సింగరేణి సంస్థ సింగరేణి కార్మికుల సంక్షేమంలో ఎప్పుడూ ముందుభాగన నిలుస్తూ వస్తుందని జిఎం తెలిపారు. అర్జీ వన్ సింగరేణి ఏరియా ఆసుపత్రిలో త్వరలోనే క్యాత్ ల్యాబ్ సెంటర్ ఏర్పాటు కానుందని తెలిపారు. ఈ మీడియా సమావేశంలో ఎస్వో టూ జిఎం చంద్రశేఖర్, పర్సనల్ మేనేజర్ రవీందర్ రెడ్డి, ఆంజనేయులు, రామ్మోహన్ రావు, లెవెన్ ఇంక్లైన్ ఏజెంట్ చిలుక శ్రీనివాస్, అధికారులు వరప్రసాద్, శ్రావణ్ కుమార్, హనుమంత్ రావు తదితరులు పాల్గొన్నారు.

# రాజన్న ఆలయ ఉద్యోగులకు ఘనంగా వీడ్కోలు



**కరపత్రం ప్రతినిధి వేములవాడ**
వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో పదవీ విరమణ పొందిన ఉద్యోగులకు ఘనంగా వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు. బుధవారం భీమేశ్వర సదన్‌లో జరిగిన ఈ కార్యక్రమం సాంప్రదాయబద్ధంగా జరిగింది. ఈ సందర్భంగా పదవీ విరమణ పొందిన అసిస్టెంట్ ఇంజనీర్ కొడిమ్యాల నాగరాజు, స్వీపర్ ఆరెల్లి లక్ష్మిని, అలాగే జూనియర్ అసిస్టెంట్ సగ్గు నాంపెల్లిని సత్కరించారు. ఆలయ అర్చకులు, వేద పండితులు స్వామివారి శేష వస్త్రం కప్పి ఆశీర్వచనాలు అందించగా, ఆలయ ఈవో రమాదేవి స్వామివారి చిత్రపటం, లడ్డూ ప్రసాదం అందించారు. మున్సిపల్ వైస్ చైర్మన్ నరాల శేఖర్ శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. టిఎన్జిఓస్ స్పెషల్ యూనిట్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, వేద పండితులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# అదృశ్యమైన మహిళ దారుణ హత్య

**– అనుమానితుడిని అదుపులోకి తీసుకున్న పోలీసులు**
పెద్దపంజాని మండల కేంద్రానికి చెందిన చంద్రమ్మ(35) అనే మహిళ దారుణ హత్యకు గురైంది. చంద్రమ్మ రెండు రోజుల నుంచి కనిపించడం లేదని కుటుంబసభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో కేసు నమోదు చేసి మహిళ కోసం గాలించగా.. పలమనేరు రూరల్ మండలం జగమర్ల అటవీ ప్రాంతంలో చంద్రమ్మ మృతదేహం లభ్యమైంది. నగదు లావాదేవీలు కారణంగా ఈ హత్య జరిగినట్లు బంధువులు అనుమానిస్తున్నారు. ఈ కేసులో అనుమానితుడిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.భార్యాభర్తల మధ్య గొడవల కారణంగా గత కొన్నేళ్లుగా భర్తకు దూరంగా ఉంటోంది చంద్రమ్మ. పెద్దపంజానిలో టైలరింగ్ పని చేస్తూ చిట్టిల వ్యాపార లావాదేవీలు కొనసాగించేది. చంద్రమ్మ కనబడడం లేదని ఆమె బంధువులు పోలీసులకు ఫిర్యాదు చేయగా.. విచారణలో ఆమె హత్య విషయం వెలుగులోకి వచ్చింది. చంద్రమ్మ హత్య స్థానికంగా తీవ్ర సంచలనం సృష్టించింది.

# కాంగ్రెస్ ప్రభుత్వ పరిపాలనలో నూతన సర్పంచులు చేస్తున్నటువంటి పనులకు సరి అయిన సమయాలలో నిధులు వచ్చేనా...???

- గ్రామాలలోప్రస్తుతం చేసిన పనులకు నిధులు అందక అప్పులు చేస్తూ పనులు చేస్తున్న సర్పంచులు
- గ్రామాలలో మొదలుపెట్టిన అభివృద్ధి పనులకు సరైన సమయాలలో నిధులను అందజేస్తేనే గ్రామాలు అభివృద్ధి చెందుతాయి
- పలు గ్రామాల సర్పంచుల ఆరోపణలు






**కరపత్రం ప్రతినిధి వెల్దుర్తి మాసాయిపేట ఏప్రిల్ 1**
తెలంగాణ రాష్ట్రంలోని మూడవసారి జరిగినటువంటి అసెంబ్లీ ఎన్నికలలో అత్యధిక ఎమ్మెల్యేల మెజార్టీతో ప్రతిపక్ష పార్టీ మద్దతు అవసరం లేకుండా కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన ఎమ్మెల్యేలు గెలవడంతో తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు కావడంతో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఎంతో ఆనందోత్సవాలను జరుపుకున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన వాగ్దానాలను నెరవేరుస్తారనే నమ్మకంతో కాంగ్రెస్ పార్టీ తరపునుండి సర్పంచ్ అభ్యర్థులుగా నిలబడితే తెలంగాణ రాష్ట్రంలో మనదే అధికారం ఉన్నది కదా అనే ఉద్దేశంతో ఎంతో ఉత్సాహంగా కాంగ్రెస్ పార్టీ తరపునుండి కాకుండా ఇండిపెండెంట్ సర్పంచ్ గా గెలుపొంది కాంగ్రెస్ పార్టీలోనే చేరడం జరిగిందని సర్పంచ్ అభ్యర్థిగా నిలబడి గెలుపొందిన సర్పంచులు
కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు అనంతరం స్థానిక సంస్థ సర్పంచ్ ఎన్నికలను నిర్వహించిన కూడా కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థులకి ఓటర్లు ఓటు వేసి గెలిపించుకున్న ఓటర్లు అలాంటి ఓటర్లకు గ్రామంలో సర్పంచ్ అభ్యర్థిగా నిలబడిన వారు గ్రామాని ఎంతో అభివృద్ధి చేస్తాము అని ఓటర్లకు ఇచ్చినటువంటి హామీలు కూడా తుంగలో తొక్కే విధంగానే అవుతుందో ఏమో అనే ఆలోచనలో తెలంగాణ రాష్ట్రంలోని కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన సర్పంచులు అయోమయ పరిస్థితిలో ఉన్నారని పలు గ్రామాల అధికార పార్టీసర్పంచులు ఆదిలోనే ఆవేదనలు వ్యక్తం చేస్తున్నారు తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్రంలోని కాంగ్రెస్ పార్టీకి చెందిన సర్పంచుల ఆవేదనను అర్థం చేసుకొని తమ గ్రామాలలో చేస్తున్నటువంటి అభివృద్ధి పనులకు నిధులు త్వరగా అందిస్తే తాము తమ గ్రామాలను మరింత అభివృద్ధి చేయడం కోసమే కృషి చేస్తామని పలు గ్రామాల సర్పంచులు తెలియజేశారు నిధులు లేనిదే గ్రామంలోని ఎటువంటి గ్రామ అభివృద్ధిసమస్యలు ఉన్న ఏమి చేయలేక పోతమని గ్రామంలోని ప్రజలు తమపై లేనిపోని అపోహలు చెప్పడమే కాకుండా ప్రభుత్వం నిధులు ఇచ్చిన కూడా తామే వాడుకుంటున్నారు అనే అనుమాన ఉద్దేశంతోనే కూడా తమపై తమ ఇళ్లపై దాడులు చేయవచ్చునని కాంగ్రెస్ పార్టీ గ్రామ సర్పంచులు అంటున్నారు ఓటమి పాలు అయినా సర్పంచులుపలు గ్రామాల ప్రజలు ప్రతిపక్ష నాయకులు ఆరోపణలు చేసినటువంటి వైనం కూడా ఉందని అలాంటి ఆరోపణలకు ఎలాంటి అవకాశం ఇవ్వకుండా తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం చూడాలని గ్రామాలలో ఎలాంటి సమస్యనైనా తీర్చడానికి గ్రామ సర్పంచ్ గా ముందస్తులోనే ఉంటామని పలు గ్రామాల సర్పంచులు తెలియజేశారు తాము సర్పంచ్గా గెలిచినప్పటినుండి తమ గ్రామాలలో పాఠశాల ప్రవారీ గోడ స్త్రీ శక్తి భవనం నూతన గ్రామపంచాయతీ గా ఏర్పడిన గ్రామాలలో గ్రామపంచాయతీ భవన నిర్మాణాలను చేపట్టడం జరిగిందని ఇప్పటికే పలు గ్రామాలలో తుది దశలోకి వస్తున్న పనులకు ఇప్పటివరకు సరియైన నిధులు రాకపోవడంతో కూడా తాము ఎన్నో ఇబ్బందులను ఎదుర్కొంటున్నామని పలు గ్రామాల సర్పంచులు ఆవేదనలు వ్యక్తం చేస్తున్నారు ఇకనైనా నిధులను విడుదల చేస్తే తాము రానున్న రోజుల్లో తమ గ్రామాలను ఎంతో అభివృద్ధి పరచుకునే విధంగానే పరిపాలనను సాగిస్తామని వారు తెలియజేశారు

# సౌకర్యాల కల్పన మాది.. సహకరించాల్సిన భాద్యత మీది...

– ప్రజలను కోరిన రామగుండం మేయర్ మహంకాళి స్వామి



**కరపత్రం ప్రతినిధి గోదావరిఖని ఏప్రిల్ 01:**
నగర పాలక సంస్థ తరపున ప్రజలకు కావలసిన సౌకర్యాలను కల్పిస్తామని, ప్రజలు కూడా తమ వంతు భాధ్యతగా చెత్త బయట పడవేయకుండా నగరపాలక సంస్థకు సహకరించాలని రామగుండం నగర మేయర్ మహంకాళి స్వామి కోరారు. వార్డు బాటలో భాగంగా బుధవారం రామగుండం నగర పాలక సంస్థ మూడవ డివిజన్ పరిధిలోని ప్రశాంత్ నగర్, వినాయక నగర్, దొడ్డి కొమురయ్య నగర్, శ్రీ నగర్ కాలనీ తదితర ప్రాంతాల్లో స్థానిక కార్పొరేటర్ వడ్లూరి రవి, అధికారులతో కలిసి ఆయన పర్యటించారు. కార్పొరేటర్ తో పాటు స్థానికులు పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకువచ్చారు. ఆయన ఆదేశాల మేరకు నగర పాలక సంస్థ అధికారులు సానిటేషన్ స్పెషల్ డ్రైవ్ చేపట్టి జిసిబి, చైన్ జిసిబి , బాబ్ కాట్ యంత్రాలతో పెద్ద మురుగు నీటి కాలువలో పూడిక తొలగించారు. మేయర్ కాలువ గట్టు పై నుండి అధికారులకు ,సిబ్బందికి ఆదేశాలు జారీ చేస్తూ పనులను దగ్గరుండి పర్యవేక్షించారు. పని పూర్తయిన తరువాతనే అక్కడి నుండి వెళ్లాలని పారిశుద్ధ్య సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. నగర పాలక సంస్థ, పబ్లిక్ హెల్త్ ఇంజనీరింగ్, ట్రాన్స్ కో తదితర ప్రభుత్వ విభాగాల అధికారులతో కలిసి వాడ వాడలా తిరుగుతూ ప్రజలను పలకరిస్తూ వారి సమస్యలు తెలుసుకుంటూ పర్యటించారు. తమ ఇంటి ముందు వీధి దీపాలు వెలగడం లేదని చెప్పిన వెంటనే అప్పటికప్పుడే అక్కడిక్కడే వీధి దీపాలు పెట్టించారు. సుమారు 10 వీధి దీపాలు వెలిగేలా చర్యలు తీసుకున్నారు. తమ డివిజన్ కు మంచి నీళ్ళు రావడం లేదని స్థానికులు ఫిర్యాదు చేయగా వెంటనే చర్య తీసుకోవాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. పబ్లిక్ హెల్త్ ఇంజనీరింగ్ విభాగం ద్వారా చేపట్టిన పనుల్లో వేగం పెంచాలని అన్నారు. ఇండ్ల మీద వేలాడుతున్న కరెంట్ తీగలను సవరించాలని ట్రాన్స్ కో అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అభివృద్ధి పనులు నిర్వహించడంలో అధికారులకు సమస్యలు తలెత్తితే వెంటనే తన దృష్టికి తీసుకురావాలని అన్నారు. స్థానికంగా ఉన్న హోటళ్ల నిర్వాహకులు కాలువల్లో చెత్త పడవేస్తున్నారని ఫిర్యాదు చేయగా తక్షణమే వారికి నోటీసులు అందజేసి జరిమానా విధించాలని ఆదేశించారు. రోడ్ల మీద, కాలువల్లో చెత్త వేసినా వాటిని ఆక్రమించినా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు.
కాగా తమ డివిజన్ లో పర్యటిస్తున్న సంధర్భంగా కాలనీ వాసులు ఆయనకు ఘనంగా స్వాగతం పలుకుతూ శాలువాలు, బొకే లకు బదులుగా నోటు పుస్తకాలు, విద్యార్థులకు ఉపకరించే వస్తువులను అందజేయడంతో వారిని ఆయన అభినందించారు. స్థానిక కార్పొరేటర్ వడ్లూరి రవి, స్వశక్తి మహిళా సంఘాల సభ్యులు, ప్రశాంత్ నగర్ పెద్ద మనుషులు, శ్రీ నగర్ కాలనీ వైభవ్ టవర్స్ తరపున వెంకట్రావ్, కాలనీ వాసులు భూపెల్లి శ్రీనివాస్ రావు, శ్రీ నగర వెల్ఫేర్ అసిసియేషన్ తరపున ప్రభాకర్ రావు, మాజీ ఆర్పి త్రివేణి, కెవిఆర్ వెజిటేబుల్స్ తరపున పది లాంగ్ నోట్ పుస్తకాలు వేర్వేరుగా అందజేయగా వినాయక నగర్ కాలనీ వాసుల తరపున నరేందర్ కలర్ చాక్ పీసులు మేయర్ కు బహుకరించారు. ఈ కార్యక్రమంలో పలువురు కార్పొరేటర్లతో పాటు నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకట స్వామి, ఎస్ఇ గురువీర , ఇఇ పివి రామన్, డిఇఇలు అఫ్తాబ్, జగదీష్, షాభాజ్, ఎఇలు జమీల్, మీర్, మనోజ్, చంద్ర మౌళి, రాంజీ , పబ్లిక్ హెల్త్ ఇంజనీరింగ్ అధికారులు మౌనిక, కిషోర్, టిపిఎస్ నవీన్, సూపరింటెండెంట్ పబ్బాల శ్రీనివాస్, సానిటరీ ఇన్స్పెక్టర్ లు నాగ భూషణం, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# జాన్సన్ గ్లోబల్ హై స్కూల్ లో గ్రాడ్యుయేషన్ డే

**కరపత్రం ప్రతినిధి కరీంనగర్ ఏప్రిల్ 1**
కరీంనగర్ జిల్లా కేంద్రంలోని వావిలాలపల్లి లోని జాన్సన్ గ్లోబల్ హై స్కూల్ లో గ్రాడ్యుయేషన్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎస్వీజేసీ విద్యాసంస్థల చైర్మన్ ఊట్కూరి మహిపాల్ రెడ్డి హాజరై సరస్వతి మాత చిత్రపటానికి పూలమాలలు వేసి జ్యోతి ప్రజ్వలన గావించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం చిన్నారులు చేసిన స్వాగత నృత్యం ఆకట్టుకుంది. విద్యార్థిని విద్యార్థులకు మెమొంటో బహుకరించి. గ్రాడ్యుయేషన్ పట్టాను అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ సింహాచలం హరికృష్ణ మాట్లాడుతూ పిల్లలకు వారి విద్యాభ్యాసం గుర్తుండిపోయే విధంగా గ్రాడ్యుయేషన్ వేడుకలు చేయడం సంతోషం అన్నారు. పిల్లలు బాల్యదశ విద్యపూర్తి చేసుకొని, ప్రాథమిక విద్యాబాసాన్ని ఆరంభించనున్నారని,వారి భవిష్యత్తు



అద్భుతంగా ఉండాలని ఆకాంక్షించారు. నాణ్యమైన విద్యానందిస్తున్న చైర్మన్ మహిపాల్ రెడ్డి, వారి ఆశయాలకు అనుగుణంగా పనిచేస్తున్న ఉపాధ్యాయులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. అదేవిధంగా పిల్లలను విద్యా వ్యవస్థపై నమ్మకం ఉంచి పాఠశాలలో చేర్పిస్తున్న తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలియజే శారు. విద్యతోపాటు అన్ని రంగాల్లో



విద్యార్థులు రాణించేందుకు,జాన్సన్ గ్లోబల్ విద్యా సంస్థ ఎప్పటికీ పనిచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్విజెసి విద్యాసంస్థల చైర్మన్ ఉట్కూరి మహిపాల్ రెడ్డితో పాటు, డైరెక్టర్లు సింహాచలం హరికృష్ణ, వంగల సంతోష్ రెడ్డి, కాంతాల రాంరెడ్డి, మేడ వెంకట వరప్రసాద్ , అధ్యాపకులు, విద్యార్థుల తల్లితండ్రులు పాల్గొన్నారు

# ఆధ్యాత్మికతతో మానసిక ప్రశాంతత

– ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

**కరపత్రం ప్రతినిధి వేములవాడ**
వేములవాడ రూరల్ మండలం ఎదురుగట్ల గ్రామంలో బుధవారం జరిగిన శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు, శాత్రాజ్‌పల్లి గ్రామంలోని మహంకాళి––బీరప్ప కామరాతి కళ్యాణ మహోత్సవంలో రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు. అనంతరం ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ కార్యక్రమంలో లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆధ్యాత్మిక చింతన మానసిక ప్రశాంతతకు మూలమని, దేవాలయ ఉత్సవాలు భక్తుల్లో



ఆధ్యాత్మిక చైతన్యాన్ని పెంపొందిస్తాయని అన్నారు. వేగవంతమైన జీవనశైలిలో ధ్యానం, భక్తి మనసుకు నెమ్మదిని ఇస్తాయని పేర్కొన్నారు. గ్రామాల్లో ఇలాంటి కార్యక్రమాలు సామాజిక సమగ్రతను కూడా బలపరుస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు, గ్రామాల సర్పంచులు, పలువురు ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ శ్రేణులు పాల్గొన్నారు.